

రంజిత్ కుమార్ సమర్పించు
ఆర్.కె. ఆర్ట్ ప్రొడక్షన్స్
మనవూరి కథ
దర్శకత్వం: కె. హేమాంబరధరరావు
ఈస్ట్‌మన్ కలర్
కథ: పాలగుమ్మి పద్మరాజు పాటలు: గోపి సంగీతం: జె.వి. రాఘవులు
పుష్పాల గోపీకృష్ణ

మన వూరి కథ

మొదటిపర్వం: మనిషికి రెండు కళ్ళవసరం ఎంతుందో మనవూరికి ఆ యిద్దరి పెద్దల అవసరం అంతుంది - కృష్ణార్జునుల్లాగా, రామయ్యా, సుబ్బయ్య కలిసి నిలబడబట్టే మనవూళ్లో అన్ని వూళ్ళలాగా పొరపొచ్చాలు, కలతలు కాలుపెట్టలేకపోయాయి! రామయ్యబాబు కూతురు లక్ష్మి, సుబ్బయ్యబాబు కొడుకు రాజు చూడ్డానికి చిలకా-గోరింకల్లా వుంటారు. ప్రాణానికి ప్రాణంగా మసిలే పెద్దలిద్దరూ యిద్దరికి పెళ్ళిచేసి స్నేహాన్ని బంధుత్వంగా మార్చుకుందామని ఎంతోసంబరపడ్డారు. ఆ మాటకొస్తే వూళ్లో అందరూ సంబరపడ్డారు. ఒక్క కరణంగారు, క్రొత్తగా చెరకు ఫ్యాక్టరీ కొన్న రాజభూషణం తప్ప!

రెండవపర్వం: వూరి ఐకమత్యం తన వ్యాపారాన్ని దెబ్బతీస్తుంది కాబట్టి తన వ్యాపారం సాగుపడాలంటే ఆ ఐకమత్యాన్ని దెబ్బతీయాలని పథకం వేశాడు రాజభూషణం! పెద్దలిద్దరూ కలిసుంటే తన మాటకు విలువుండటంలేదనే తాపత్రయంతో కరణంగారుకూడా రాజభూషణంతో చెయ్యకలిపాడు. వూరి దేవత పల్లమ్మ వక్రంగా చూసిన ఒక్క క్షణంలో ఒకచిన్న తగాదా పెద్దలిద్దరిమధ్య పెద్ద సుడిగుండాన్నే సృష్టించింది, అందుకు సూత్రధారులు రాజభూషణం, కరణం. ఐనా, ఎంతో ముందుచూపుతో, మళ్ళీ తిరిగి ఆలోచించుకున్నారు పెద్దలిద్దరూ తప్పెవరిదైనా తాము విడిపోవడానికి వీలులేదని నిర్ణయించుకున్నారు, అలా అని పల్లమ్మ దేవత ముందు ప్రమాణం చేసుకున్నారు. ఈ కలయికకి సూత్రధారులు మల్లి - పూజారి శివయ్య!

మూడవపర్వం: ఐనా, ఎక్కడో అపశృతి పలికింది. నువ్వే నేను అనుకున్నవాళ్లు - నువ్వా? నేనా? అనుకున్నారు. ప్రాణస్నేహితులు బద్ధవిరోధులయ్యారు. చివరికి కావాలని, లక్ష్మినికూడా విడదీశారు. స్వచ్ఛంగా, నిర్మలంగా వుండే ఆకాశంలో మబ్బులు, కమ్మనేకూడదు. కమ్మితే కుండపోతగా వర్షించిన తరువాతగాని తిరిగి ఆకాశం ప్రశాంతంగా వుండదు. కానీ ఈలోగా ఆ కుంభవృష్టికి ఎన్నో మహావృక్షాలే నేలకూలిపోవచ్చు. అలా మన వూరికి సంభవించిన ఒక ప్రళయంనుండి వూరిని, ప్రజల్ని అందరిని కాపాడి తను మాత్రం నేలకూలిపోయింది ఒక చిన్నారి మొలక! ఆ దీపం గోరంతయినా దాని వెలుగు కొండంత.

యిది మీ వూరి కథా! మా వూరి కథా? నిజానికి ప్రతి వూరి కథ!

అందుకే యిది మనవూరి కథ!

... పాటలు ...

పాట 1 రచన : గోపి

పాడినవారు : పి. సుశీల

పల్లవి : ఏ పల్లె సాటిరాదు మా పల్లెకూ
ఇక్కడే పుడతాను జన్మజన్మకూ

చరణం : పరిమళ్ళకు గంగమ్మ వాలుచూపులు
వాకిళ్ళకు గౌరమ్మ పైడిపూతలు
సిరిసంపదలన్నవి మా ఎల్లదాటి వెళ్ళవు :
పొరపొచ్చాలన్నవి మా పొలిమేరను చేరవు : ॥ఏ పల్లె॥

చరణం : బంతిపూల రథాలు మా ఆడబడుచులూ
పులిపిల్లలు మావాడ రైతు బిడ్డలు
కలిఅంబలి తాగినా కలతనేది తెలియదు
మళ్ళ తడపడం తప్ప కళ్ళకు తడి తెలియదు ॥ఏ పల్లె॥

చరణం : ఈ గుడిలో మల్లమ్మ కొలువుంటాదీ
గడప గడపకూ ఆయమ చలవుంటాదీ
అమ్మ నాన్న లేని నాకు మల్లమ్మేతల్లీ
నోరులేని మల్లమ్మకు నేను కన్నతల్లీ ॥ఏ పల్లె॥

పాట 2 రచన : గోపి

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

అతడు : మామకూతురా నీకో మాటున్నాదీ
పడుచు గుండె నీ పొందే కోరుతున్నదీ
నువ్వు - ఔనంటే జొన్నచేను చాటున్నదీ

ఆమె : వగలమారి బావయ్యా రభస చెయ్యకు
పగలు రాత్రి లేకుండా దారి కాయకు
నువు - దారికాసి నలుగురిలో అలుసు చేయకు
నా పరువు తీయకు !

అతడు : ఏత మెక్కుదామన్నా "నీ" ఊసే
అరక దున్నుతూవున్నా "ఆ" ధ్యాసే

ఆమె : పూలు ముడవబోతున్నా "నీ" ఊసే
నే చల్ల చిలుకబోతున్నా "ఆ" ధ్యాసే ॥మామ॥

అతడు : పగలంతా కోరికతో తెలవారే
రేయేమో పగటికలలు సరిపోయె

ఆమె : వలపేమో నీ చెంతకు తరిమిందీ
పాడు సిగ్గేమో పగ్గమేసి లాగిందీ ॥మామ॥

పాట 3

రచన : గోపి
పాడినది : బాలసుబ్రహ్మణ్యం, సుశీల

పల్లవి : వచ్చిందీ కొత్త పెళ్ళికూతురు
మనసుకు తెచ్చింది కొండంత వెలుతురు

చరణం : నడయాడే వెన్నెలలా
చిరుగాలి తెమ్మెరలా
ఎలమావి లే చిగురులా
సొగసు విరిబోణిలా
నిండు తరవాణిలా ॥వచ్చిందీ॥

చరణం : పరువాలా మిసమిసలు
చిరునవ్వు దొంతరలు
నడిచేను రాయంచలా
ముద్దు బావంతిలా
ముద్దు పూబంతిలా ॥వచ్చిందీ॥

పాట 4 రచన : కొసరాజు

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రాఘవులు-కోరస్

పల్లవి : ఓయమ్మా - మల్లమ్మా
వరహాల మల్లమ్మా
చేయెత్తి మొక్కేము
బంగారు బొమ్మా
మల్లమ్మా మాయమ్మా
మా పాలి దైవం నీవమ్మా

చరణం 1 : హోరున వానలు కురిసేటి వేళా
ఏరు జోరుగ పొంగి ముంచేటి వేళా
నీ వూరికోసం
నీ వారికోసం
ప్రాణాలు బలిదాన మిచ్చావమ్మా ॥ఓయమ్మా॥

చరణం 2 : నీ రూపు శిలగా వెలిసిందమ్మా
నీ పేరు ప్రతినోట నిలిచిందమ్మా
మా చేలు పచ్చగా
మా ఇళ్ళు చల్లగా
దీవించి మమ్ము కాపాడవమ్మా ॥ఓయమ్మా॥

చరణం 3 : పూలతోటి నిన్ను పూజింతుమమ్మా
పాలతోటి ఓలలాడింతుమమ్మా
జాతరలు చేసీ
బోనాలు పోసీ
కలకాలము నిన్ను కొలిచేమమ్మా ॥ఓయమ్మా॥

పాట 5 రచన : అప్పలాచారి

పాడినవారు ; యస్. పి. బాలసుబ్రహ్మణ్యం - వసంత

అతడు : అందించు అందించు హాయిగా
అందాల ప్రేమ నాకు తీయగా
నీ సోకంతా నేను చూస్తుంటా
ఫో పొమ్మన్నా నేను పడివుంటా !

ఆమె : అందిస్తా - అందిస్తా హాయిగా
అందాల ప్రేమ నీకు తీయగా

అతడు : మట్టగోచి పెట్టుకోని
దిమ్మమీద కూర్చోని
గిత్తమీద చెయ్యేసి తోలుతుంటే రంభలాగున్నావు
బంబలకరె పంబలాగున్నావు - కాని ఒకటి....
నిన్ను విడిచి బతకలేను
చూడకుండ ఉండలేను ॥అందించు॥

ఆమె : తలకు రంగేసుకోని
మొగిలిసెంటు పూసుకోని
మందుకొట్టి నువ్వొచ్చి ఊగుతుంటే

అతడు ; ఎలా ఉన్నానంటావ్ ?

ఆమె : కోతిలాగున్నావు

అతడు : పోదు బడాయి
ముసలి తాత లాగున్నావు
ఆశ జాస్తి - అసలు నాస్తి
అరవకుండ ఊరుకో ॥అందిస్తా॥

పాట 6 రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, యస్ పి. బాలసుబ్రహ్మణ్యం

అతడు : గోదారికి ఏ ఒడ్డైనా నీరు ఒక్కటే
కుర్రదానికి ఏ వైపైనా అందమొక్కటే

ఆమె : కొంగులు రెండూ వేరైనా కోక ఒక్కటే
ఈ కుర్రాడికి ఏ పొద్దూ కోరికొక్కటే

అతడు : పడవెంత చిన్నదైనా గెడవేసి నడపాలి

ఆమె : పడుచెంత సొంతమైనా ముడివేసి అడగాలి

అతడు : గాలి చూసి వాలు చూసి తెరచాప ఎత్తాలి !

ఆమె : ఎంత వీలైన వేళైనా తెరచాటు వుండాలి ॥గోదా॥

ఆమె : పోటొచ్చిన ఏటికీ ఎత్తుపల్లమొక్కటే

అతడు : పొంగొచ్చిన వయసుకు పగలు రేయి ఒక్కటే

ఆమె : పగలు రేయి కలుసుకునే హద్దు ఒక్కటే

అతడు : పలుకరాని పెదవులకు ముద్దు ఒక్కటే ॥గోదా॥

అతడు : ముత్యాలు చెమటపట్టి–మురిపాల రైక తడిసి
జారుతున్న కొప్పు నువ్వు సర్దుతుంటె
బొమ్మలాగున్నావు గుంతలకిడి గుమ్మలాగ వున్నావు
కానీ ఒకటి
కస్సు బుస్సు లాడవద్దు–నవ్వితేనే నాకు ముద్దు అందిస్తా

తారాగణం

కృష్ణ, జయప్రద రోజారమణి, సత్యనారాయణ
రాజబాల, అల్లు రామలింగయ్య, ప్రభాకరరెడ్డి
రావు గోపాలరావు మొదలగువారు

టెక్నీషియన్స్ :

కథ –	పాలగుమ్మి పద్మరాజు
మాటలు –	గోపి
పాటలు –	ఆత్రేయ, కొసరాజు, అప్పలాచారి, గోపి
సంగీతం –	జె. వి. రాఘవులు
నేపథ్యం –	ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల, వసంత, రాఘవులు
నృత్యములు –	శీను, నరసరాజు
దుస్తులు –	కృష్ణ
మేకప్ –	రమేష్, మాధవరావు. జయకృష్ణ, సుబ్రహ్మణ్యం
ఛాయ –	గోపీకృష్ణ పుష్పాల
కూర్పు –	బాబూరావు
కళ –	కృష్ణ
స్టిల్స్ –	అర్జునరావు
పబ్లిసిటీ –	గంగాధర్
ప్రెస్ –	మోహన్ కుమార్
ప్రొడక్షన్ –	సుబ్బారావు ఎం. వి
సహకార దర్శకత్వం –	నందూరి గోపాల్

నిర్మాత : **రంజిత్ కుమార్**

దర్శకత్వం : కె. **హేమాంబరధరరావు**

శ్రీ పద్మనాభ, విజయవాడ. 3.